MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



TS-bPASS

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assessments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 8-08-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

ప్రజా సమస్య

# ప్రభుత్వ ధర ఒకటి... వసూలు మరొకటి..!!

వినియోగదారుడు అవేదన






» ఎల్పీజీ డెలివరీపై వినియోగదారుల ఆందోళన

» రూ.1,013 సిలిండర్‌కు రూ.1,100 పైనేనా?

» ధరల వ్యత్యాసంపై అధికారుల స్పందన ఎప్పుడు?

» గ్యాస్ డెలివరీలో పారదర్శకత ఎక్కడ?

2లో

**వినియోగదారుల ఆరోపణలు**

- బుకింగ్ సమయంలో ఒక ధర.. డెలివరీ సమయంలో మరొక ధర
- ప్రతి డెలివరీకి అదనంగా రూ.70 నుంచి రూ.100 వరకు వసూలు
- బలవంతంగా నగదు వసూళ్లు చేస్తున్నారు
- బిల్లులో పూర్తి వివరాలు ఇవ్వడం లేదు
- ఫిర్యాదు చేసినా స్పందన లేదు

ఎల్పీజీ సిలిండర్ ధరలను ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ.. డెలివరీ సమయంలో వినియోగదారుల నుంచి అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన ధరతో పోలిస్తే రూ.70 నుంచి రూ.100 వరకు ఎక్కువగా వసూలు చేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు. ఈ అక్రమ వసూళ్లపై సంబంధిత అధికారులు ఇప్పటికి స్పందించకపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది.




## గ్రామీణాభివృద్ధికి సర్పంచుల

# సమష్టి కృషి అవసరం

- హట్టహాసంగా హత్నూర మండల సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం
- గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా సర్పంచులు పనిచేయాలి
- సీఎస్ఆర్ నిధులతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తాం
- రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం
- సర్పంచుల ఐక్యతతోనే గ్రామాల అభివృద్ధి కృషి
- ప్రజా సమస్యల పరిష్కారంలో సర్పంచులదే కీలక పాత్ర
- పరిశ్రమల కాలుష్యానికి సీఎస్ఆర్ నిధులు ఇవ్వాలి
- మహిళా సర్పంచులు స్వతంత్రంగా పరిపాలించాలి
- సిఎస్ఆర్ నిధులను మండల అభివృద్ధికే వినియోగించాలి: ఆంజనేయులు గౌడ్

[redacted]



హత్నూర మండల సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం వీఎస్ఆర్ గార్డెన్స్‌లో సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఆవుల రాజిరెడ్డి, శివన్నగారి ఆంజనేయులు గౌడ్, చిలుముల సుహాసిని రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని సర్పంచులను సన్మానించారు. గ్రామీణాభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా సర్పంచులు సమష్టిగా పనిచేయాలని, సీఎస్ఆర్ నిధులను స్థానిక అభివృద్ధికే వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత




**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పల్ రెడ్డి సేవా సంస్థ ద్వారా 8వ తరగతి విద్యార్థులకు (ఎన్ఎంఎంఎస్ ) నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షకు సంసిద్ధులు కావడానికి అవసరమైన స్టడీ మెటీరియల్ ను సంస్థ తరపున ఫౌండేషన్ చైర్మన్ పల్ రెడ్డి రామిరెడ్డి మరియు డైరెక్టర్ నరసింహారెడ్డి లు పాఠశాలలో విద్యార్థులకు అందజేశారు.ఈ సమావేశంలో గత సంవత్సరం మెరిట్ స్కాలర్షిప్ అర్హత పొందిన విద్యార్థి దుబ్బ ప్రజ్వల్ ను సంస్థ చైర్మన్ అభినందించారు..మేము అందించే ఈ మెటీరియల్ తో విద్యార్థులు మెరిట్స్ స్కాలర్ షిప్ ఎక్కువమంది అర్హత పొందాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తల్లమల్ల మల్లేశం,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే బాల ప్రసాద్, ఉపాధ్యాయులు కే సత్తిరెడ్డి, అన్నపురెడ్డి, రాజేశ్వర్,,స్వామి, వెంకట్ రెడ్డి, డి వెంకటేశ్వర్లు, శిరసవాడ చంద్రం, సబిత,సదాలక్ష్మి,రత్నయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# బోనాలు.. బస్సుల మళ్లింపు

అంబర్‌పేట్ బోనాల సందర్భంగా ఆది, సోమవారం ఆర్టీసీ బస్సులు 113ఎం, 113కే/ఎల్‌ను అంబర్‌పేట ఫ్లైఓవర్ మీదుగా నడుపుతున్నట్లు గ్రేటర్ ఆర్టీసీ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 107వీ బస్సులను జిందా తిలిస్మత్-ముసారాంబాగ్ మార్గంలో నడుపుతున్నట్లు పేర్కొన్నారు. 115 రూట్ బస్సులు అంబర్‌పేట పోలీస్ లైన్స్-రామంతాపూర్ మార్గం మీదుగా నడుస్తాయని వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. బస్సుల రాకపోకలపై జేబీఎస్‌లో కమ్యూనికేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. బస్సుల సమాచారం కోసం 9959226160 నంబర్‌ను సంప్రదించొచ్చని వివరించారు.



# ప్రభుత్వ ధర ఒకటి...వసూలు మరొకటి..!!

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ద్వారా వినియోగదారులకు అందిస్తున్న ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల ధరల విషయంలో వివాదం నెలకొంది. ప్రభుత్వం నిర్ణయించిన ధర సుమారు రూ.1,013గా ఉన్నప్పటికీ, కొంతమంది వినియోగదారుల నుంచి రూ.1,100కు పైగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఒక్కో సిలిండర్‌పై అదనంగా వసూలవుతున్న మొత్తానికి కారణం ఏమిటన్న ప్రశ్నలు వినియోగదారుల నుంచి వెల్లువెత్తుతున్నాయి.

**రూ.1,013 ధర అయితే రూ.1,100 పైన ఎందుకు?**

గ్యాస్ సిలిండర్‌కు ప్రభుత్వం నిర్ణయించిన ధరకు, వినియోగదారుల వద్ద నుంచి వసూలు చేస్తున్న మొత్తానికి మధ్య వ్యత్యాసం ఎందుకు ఏర్పడుతోందో అధికారులు స్పష్టత ఇవ్వాలని వినియోగదారులు కోరుతున్నారు. డెలివరీ ఛార్జీలు, రవాణా ఖర్చులు లేదా ఇతర అధికారిక రుసుములు ఉంటే వాటి వివరాలను బహిరంగంగా వెల్లడించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ధర ఎంత? డెలివరీ ఛార్జీ ఎంత? ఇతర రుసుములు ఏమైనా ఉన్నాయా? అనే విషయాలపై స్పష్టమైన బిల్లుతో పాటు రశీదు ఇవ్వాలని వినియోగదారులు కోరుతున్నారు.

**డెలివరీ పేరుతో అదనపు వసూళ్లా?**

గ్రామీణ ప్రాంతాల్లో గ్యాస్ వినియోగదారులు ఇప్పటికే రవాణా, ఇతర ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో సిలిండర్ డెలివరీ పేరుతో అదనపు మొత్తాలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రతి సిలిండర్‌పై అదనంగా వసూలు చేస్తున్న మొత్తం ఎక్కడికి వెళ్తోంది? ఎవరి అనుమతితో వసూలు చేస్తున్నారు? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అధికారికంగా నిర్ణయించిన ధరకు మించి వసూలు చేస్తే దానికి సంబంధించిన నిబంధనలు ఏమిటో అధికారులు వెల్లడించాల్సిన అవసరం ఉంది.

**సిండికేట్‌గా మారిందా?**

గ్యాస్ సరఫరా, డెలివరీ, ధరల విషయంలో సంబంధిత వ్యక్తులు ఒకే విధంగా వ్యవహరిస్తున్నారనే అనుమానాలను కొందరు వినియోగదారులు వ్యక్తం చేస్తున్నారు. దీంతో ధరల విషయంలో ఏదైనా సిండికేట్ వ్యవహారం కొనసాగుతోందా? అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. అయితే ఇది కేవలం వినియోగదారుల ఆరోపణలేనని, వాస్తవ పరిస్థితులు అధికారిక విచారణ ద్వారా తేలాల్సి ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ధరల వసూళ్లపై అధికారులు రికార్డులను పరిశీలించి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని వారు కోరుతున్నారు.

**అధికారుల మౌనం వెనుక ఆంతర్యం ఏమిటి?**

వినియోగదారుల నుంచి అదనపు వసూళ్ల ఆరోపణలు వస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ సంస్థ ఆధ్వర్యంలో జరిగే గ్యాస్ సరఫరాలో ధరల విషయంలో పారదర్శకత ఉండాల్సిన అవసరం ఉందని వినియోగదారులు అంటున్నారు.ఏప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై అధికారులు స్పందించాల్సిన బాధ్యత లేదా? ధరల వ్యత్యాసంపై తనిఖీలు ఎందుకు నిర్వహించడం లేదు? అదనపు వసూళ్లు నిజమే అయితే బాధ్యులపై చర్యలు ఎప్పుడు? అంటూ వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు.

# గ్రామీణాభివృద్ధికి సర్పంచుల సమష్టి కృషి అవసరం





**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 07:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండల సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం వీఎస్ఆర్ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఫోరం మండల అధ్యక్షుడు చార్ల మణిదీప్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివన్నగారి ఆంజనేయులు గౌడ్, మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్‌పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గుండ్ల మాచునూరు సర్పంచ్ బేగరి శ్రీహరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు సర్పంచులు పరస్పరం ఆత్మీయంగా కలుసుకున్నారు. అనంతరం ముఖ్య అతిథులు సర్పంచులను ఘనంగా సన్మానించారు. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో సర్పంచుల పాత్ర కీలకమని ఆవుల రాజిరెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి గ్రామీణాభివృద్ధే ప్రధాన లక్ష్యంగా సర్పంచులు పనిచేయాలని ఆవుల రాజిరెడ్డి సూచించారు. రాజకీయాలు, తప్పుడు ప్రచారాలకు అడ్డుకట్ట వేయాలని, ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి నేరుగా తీసుకురావాలని అన్నారు. ముందుగా సర్పంచులు సంబంధిత అధికారులను కలిసి గ్రామ సమస్యలను రాతపూర్వకంగా అందించి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సర్పంచులంతా ఐక్యంగా పనిచేస్తే సీఎస్ఆర్ నిధులను వినియోగించుకుని గ్రామాలను మరింత అభివృద్ధి చేయవచ్చని అన్నారు. హత్నూర మండలంలోని పరిశ్రమల వల్ల స్థానికులకు ఉద్యోగాలు, అభివృద్ధి నిధులు అందే అవకాశం ఉందని, అయితే పల్పనూర్ గ్రామంలో పరిశ్రమలు లేకపోయినా కాలుష్య సమస్య ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా సర్పంచులు భర్తలపై ఆధారపడకుండా స్వతంత్రంగా పరిపాలన కొనసాగించాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శిక్షణ తరగతులు అవసరమని అన్నారు. అనంతరం మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివన్నగారి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ.. గ్రామీణాభివృద్ధిలో సర్పంచుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఎలా పనిచేస్తారో, గ్రామానికి సర్పంచ్ అదే విధంగా పనిచేయాలని పేర్కొన్నారు. గ్రామ సమస్యలపై సర్పంచులు జవాబుదారీతనంతో వ్యవహరించాలని సూచించారు. ఏ మండలానికి సంబంధించిన సీఎస్ఆర్ నిధులను ఆ మండల అభివృద్ధికే వినియోగించాలని అన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అనంతరం మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్‌పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండే ముఖ్య ప్రజాప్రతినిధి సర్పంచ్ అని అన్నారు. ఎన్నికల సమయంలో జరిగిన విభేదాలను పక్కనపెట్టి ప్రజలందరికీ సమానంగా సేవలందించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే భవిష్యత్తులో ప్రజల ఆదరణ, ఆశీర్వాదాలు లభిస్తాయని అన్నారు. హత్నూర మండలంలో పరిశ్రమల కారణంగా కాలుష్యం ఏర్పడుతున్నందున, దానికి ప్రతిఫలంగా సీఎస్ఆర్ నిధులు అందేలా చర్యలు తీసుకోవాలని పలువురు సర్పంచులు కోరగా, ఈ విషయాన్ని అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని సుహాసిని రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీఏ చైర్మన్ దుర్గారెడ్డి, సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు బేగరి యాదగిరి, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కావటి రాములు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు07/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ 4వ వార్డు మెంబర్ కవాటి మల్లయ్య తండ్రి కవాటి రాములు ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి. వీరివెంటా సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గ్రామ సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి మరియు గ్రామ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో బెంగళూరులో ఘనంగా 11వ ఓబీసీ జాతీయ మహాసభ

**బెంగళూరు, ఆగష్టు 07(క్రైమ్ మిర్రర్):** బీసీల హక్కుల సాధనకు ఐక్య ఉద్యమమే మార్గం-వీరమల్ల కార్తీక్ గౌడ్ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో బెంగళూరులో నిర్వహించిన 11వ ఓబీసీ జాతీయ మహాసభ ఘనంగా జరిగింది. ఈ మహాసభకు బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్తీక్ గౌడ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఉన్న బీసీల హక్కులు, సమస్యలు, విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం, జనాభా ప్రాతిపదికన న్యాయమైన వాటా వంటి కీలక అంశాలపై జాతీయ స్థాయిలో చర్చ జరగడం అభినందనీయమన్నారు. జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో బీసీల హక్కుల కోసం కొనసాగుతున్న ఉద్యమం దేశవ్యాప్తంగా బీసీలను ఐక్యం చేస్తోందన్నారు. బీసీలు కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా అధికారంలో సముచిత భాగస్వాములుగా ఎదగాలని ఆయన అన్నారు. ఈ మహాసభకు కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా హాజరై బీసీల సమస్యలు, సామాజిక న్యాయం తదితర అంశాలపై జరిగిన కార్యక్రమంలో పాల్గొనడం ప్రత్యేకతగా నిలిచిందన్నారు. బీసీల జనాభా లెక్కలను నిర్వహించి, జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని వీరమల్ల కార్తీక్ గౌడ్ డిమాండ్ చేశారు. బీసీల హక్కుల సాధన కోసం తెలంగాణ నుంచి కూడా ఐక్యంగా పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ మహాసభలో మునుగోడు నియోజకవర్గ నాయకులు అనిల్, మధు, చరణ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు. బీసీల ఐక్యతే మన బలం హక్కుల సాధనే మన లక్ష్యం అనే నినాదంతో భవిష్యత్తులో మరింత బలమైన ఉద్యమాలను చేపడతామని వీరమల్ల కార్తీక్ గౌడ్ తెలిపారు.



## ఆలయ పునర్నిర్మాణంపై అర్చకుల స్పష్టత..!!



- సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అవాస్తవం
- ఆలయ పునర్నిర్మాణానికి మేమంతా పూర్తి మద్దతు : ఆలయ అర్చకులు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణాన్ని అర్చకులు వ్యతిరేకిస్తున్నారంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఆలయ అర్చకులు స్పష్టం చేశారు. ఆలయాన్ని కృష్ణశిలతో శాశ్వత రాతి కట్టడంగా మరింత వైభవంగా పునర్నిర్మించడం తమకు గర్వకారణమని తెలిపారు. ఆగమ శాస్త్ర నిపుణులు, వేద పండితులు, దేవాదాయ శాఖ అధికారులు, శృంగేరి జగద్గురువుల మార్గదర్శకత్వంలో శాస్త్రోక్తంగా పనులు చేపట్టినట్లు వెల్లడించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిత్యాభిషేకాలు, నిత్యార్చనలు, ఇతర పూజా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. అర్చకులు భావోద్వేగానికి గురయ్యారంటూ జరుగుతున్న అసత్య ప్రచారాన్ని భక్తులు నమ్మవద్దని కోరారు. ఈ సమావేశంలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు పనగంటి పనీంద్ర శర్మ, ముఖ్య అర్చకులు ఆరుట్ల రామాచార్యులు, అర్చకులు గట్టు రాము, రామకృష్ణ, శరత్ చంద్ర శర్మ, పవన్ శర్మ, విజయ్ శర్మ, రాజు శర్మ, ఫణి శర్మ, రాధాకృష్ణ శర్మ తదితరులు పాల్గొన్నారు.ఎ

## మునుగోడులో పలు పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ రమాదేవి

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎస్ డిఎఫ్ నిధుల నుండి పలు మరమత్తుల పనులు మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ గదుల నిర్మాణానికి సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహా గౌడ్ సంబంధిత అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు..జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని కార్మికులను సన్మానించారు.వార్డు సభ్యులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# కల్వకుర్తి ప్రభుత్వ ఐటీఐ, ఏటీసీల్లో రెండో విడత అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ, ఏటీసీ కళాశాలల్లో రెండో విడత ప్రవేశాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఈ నెల 6వ తేదీ నుంచి 15వ తేదీ వరకు స్వీకరించనున్నట్లు జిల్లా ఐటీఐ కన్వీనర్, ప్రిన్సిపాల్ కె. జయమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు "తెలంగాణ ఐటీఐ అడ్మిషన్ వెబ్‌సైట్" (https://reference-url-citation.invalid/0) ద్వారా తమ మొబైల్ నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అడ్మిషన్‌కు సంబంధించిన సమాచారం, ముఖ్యమైన సందేశాలు మొబైల్ ద్వారా అందే అవకాశం ఉన్నందున అభ్యర్థులు తమ సొంత మొబైల్ నంబర్‌ను నమోదు చేసుకోవడం మంచిదని తెలిపారు. అభ్యర్థులు ఎస్ఎస్‌సీ, కుల ధ్రువీకరణ పత్రం, బోనఫైడ్/స్టడీ సర్టిఫికెట్ తదితర ఒరిజినల్ ధ్రువపత్రాలను ఫొటోతో సహా స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. 1 నుంచి 7వ తరగతి వరకు తెలంగాణలో చదివిన అభ్యర్థులను స్థానిక అభ్యర్థులుగా పరిగణిస్తామని తెలిపారు. అభ్యర్థులు తమకు నచ్చిన ఒక సంవత్సరం, రెండు సంవత్సరాల ట్రేడ్లను ప్రాధాన్యత క్రమంలో



ఎంచుకునే అవకాశం ఉందన్నారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసిన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను సమీపంలోని ఏదైనా ప్రభుత్వ ఐటీఐలో ఈ నెల 17వ తేదీలోగా వెరిఫికేషన్ చేయించుకోవాలని సూచించారు. గడువులోగా సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేయించుకోని వారికి సీటు కేటాయింపు జరగదని స్పష్టం చేశారు. మొదటి విడతలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని సీటు పొందని విద్యార్థులు మళ్లీ కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, వారు ఆన్‌లైన్‌లోనే తమకు నచ్చిన వివిధ ట్రేడ్ల ఆప్షన్లను ఎంచుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఐటీఐలో ప్రవేశాలు పొందాలని జిల్లా ఐటీఐ కన్వీనర్ కె. జయమ్మ కోరారు.

# మునుగోడులో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** చేనేత వస్త్రాలను ధరించి చేతి వృత్తులను కాపాడాలని మునుగోడు ఎస్సై శోభన్ బాబు అన్నారు. మునుగోడులోని శ్రీ భక్త మార్కండేయ దేవస్థాన ప్రాంగణంలో జరిగిన జాతీయ చేనేత దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.ఎస్సై శోభన్ బాబు మాట్లాడుతూ చేనేత కార్మికులు ఎన్నో వ్యయ ప్రయాసల కూర్చి అందమైన చేనేత చీరలు తయారు చేస్తూ సమాజానికి అందిస్తున్నారని కొనియాడారు .ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ పదవి విరమణ లేని వృత్తి ఏదైనా ఉందంటే అది చేనేత వృత్తి అని ,ఎంతో అందమైన చీరలు తయారు చేస్తూ మునుగోడుకు పేరు తెస్తున్నారని కొనియాడారు. మునుగోడు చేనేత సహకార సంఘం అధ్యక్షులు అవ్వారి భాస్కర్ మాట్లాడుతూ ప్రథమ స్వాతంత్ర సంగ్రామం పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తులను వ్యతిరేకిస్తూ చేనేత కార్మికులు పాలిస్టర్ వస్త్రాలను 1905 వ సంవత్సరంలో బెంగాల్లో తగలబెట్టి ప్రథమ స్వతంత్ర సంగ్రామాన్ని మొదలుపెట్టారని గుర్తుకు తెచ్చారు..రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న చేనేత కార్మికుల త్రిఫ్ట్ ఫండ్, నేతన్న నేస్తం, బీమా పెండింగ్ నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం చేనేతపై విధించిన ఐదు శాతం జీఎస్టీ తొలగించాలని డిమాండ్ చేశారు .ఈ



సందర్భంగా భవాని సిల్క్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు సిలివేరు సుదర్శన్ మాట్లాడుతూ జియో టాక్ కలిగి ఉన్న ప్రతి చేనేత కార్మికునికి ముద్ర లోన్ లు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘాల పాలకవర్గ సభ్యులు మిరియాల సుభద్ర, రావిరాల కుమారస్వామి , గంజి నరేందర్, మిరియాల సత్తయ్య, సింగం వెంకటేశం, సంగిశెట్టి చంద్రకళ, కర్నాటి రాజు బొల్ల చంద్రకళ, సింగం సత్తయ్య గంజి రాజయ్య, చెరుపల్లి యాదగిరి, కర్నాటి రాజు, మిరియాల మధుకర్, సింగం స్వామి, చిలుకూరి మధు, సింగం ఈశ్వరమ్మ, మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు..

# తల్లిపాలే బిడ్డకు తొలి టీకా..

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలపై కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రిలో అవగాహన

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింత తల్లులు, నర్సింగ్ సిబ్బంది, ఆశా వర్కర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యత, శిశువుల ఆరోగ్యంపై దాని ప్రభావం గురించి అవగాహన కల్పించారు. 2026 సంవత్సరానికి ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ప్రధాన అంశంగా "స్థిరమైన జీవితానికి తల్లిపాలతో శుభారంభం – – ఇప్పటికే ఫలితాలు ఇచ్చిన చర్యలను మరింత బలోపేతం చేద్దాం" అనే నినాదంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 22వ వార్డు కౌన్సిలర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ.. "సీసా పాలు వద్దు.. తల్లి పాలు ముద్దు" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలు అందించడం ద్వారా శిశువుకు ఆరోగ్యకరమైన జీవితానికి బలమైన పునాది వేయవచ్చని తెలిపారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం మాట్లాడుతూ.. శిశువు పుట్టిన వెంటనే అరగంటలోపే ముర్రుపాలు పట్టించాలని సూచించారు. పుట్టినప్పటి నుంచి మొదటి ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలు



మాత్రమే ఇవ్వాలని, అనంతరం అదనపు ఆహారంతో పాటు రెండేళ్ల వరకు తల్లిపాలు కొనసాగించాలని తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల విరేచనాలు, నిమోనియా, ఊబకాయం, పళ్ల పుచ్చు వంటి అనారోగ్య సమస్యలు తగ్గడంతో పాటు శిశువులో మెదడు ఎదుగుదల, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. జనరల్ సర్జన్ డాక్టర్ యశోద, గైనకాలజిస్ట్ డాక్టర్ వసంతదేవి మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు ఇచ్చే సమయంలో తల్లి బిడ్డను సరైన విధంగా పట్టుకునే పద్ధతులను వివరించారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల కాన్పు అనంతరం అధిక రక్తస్రావం తగ్గడంతో పాటు భవిష్యత్తులో రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి సమస్యల నుంచి రక్షణ లభించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనిక, హెడ్ నర్సులు ఉమాదేవి, స్వరూప, నర్సింగ్ ఆఫీసర్లు, ఆశా వర్కర్లు, బాలింత సహాయకులు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత అనేది వృత్తి కాదు.. మన సంస్కృతికి ప్రతీక

**జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేత కార్మికుడు కుకుడాల వెంకటేష్‌కు ఘన సన్మానం**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ మార్కండేయ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కండేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, చేనేత రంగంలో సేవలందిస్తున్న నేత కార్మికుడు కుకుడాల వెంకటేష్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ చేనేత అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాదని, అది భారతీయ సంస్కృతి, సంప్రదాయం, స్వాభిమానానికి ప్రతీక అని పేర్కొన్నారు. తరతరాలుగా నూలుపోగులతో వస్త్రాలను తయారు చేస్తూ ప్రజల జీవన విధానంలో చేనేత కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. “మనిషికి ప్రాణం పోసేది దేవుడైతే.. ఆ ప్రాణానికి మానం కప్పేది నేతన్న. తల్లి పేగు బంధంతో జన్మనిస్తే.. నేతన్న పోగు బంధంతో గౌరవాన్నిస్తాడు” అంటూ నేతన్నల సేవలను కొనియాడారు. నూలుపోగులను పేర్చి, రంగులను అద్ది, తమ శ్రమను వస్త్రాలుగా మలుస్తూ మానవ నాగరికతకు చేనేత కార్మికులు అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. చేనేత రంగాన్ని, నేత కార్మికుల సంక్షేమాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు తెలిపారు. దేశానికి, దేహానికి అందం అద్దుతూ భారతీయ సంస్కృతికి చిరునామాగా నిలుస్తున్న ప్రతి చేనేత కార్మికుడికి, ప్రతి పద్మశాలి నేతన్నకు జాతీయ చేనేత దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ మార్కండేయ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మేకల రాజేందర్, ప్రధాన కార్యదర్శి మాకం రమేష్, కోశాధికారి గంజి హరి ప్రసాద్, కౌన్సిలర్ బోడ నర్సింహా, సంఘం సభ్యులు మాకం నారాయణ, కర్నె జంగయ్య, గోస్కి అమరేందర్, చెరుపల్లి నరసింహా, నామని రమేష్, పున్న రమేష్, కోట ఆనంద్, గాజుల మధు, బావండ్ల నరేందర్, ఇమ్మడి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి శుభాకాంక్షలు



**క్రైమ్ మిర్రర్,ఎల్బీనగర్ ,ఆగస్ట్ 07:** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని అనంతవేణి నగర్ కాలనీలో శ్రీ భావన ఋషీదేవ చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, చేనేత కార్మికులకు జాతీయ చేనేత దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. దేశ ఆర్థిక, సాంస్కృతిక అభివృద్ధిలో చేనేత రంగం విశిష్ట పాత్ర పోషిస్తోందని, చేనేత కళాకారుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు అరవింద్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, అనిల్ చౌదరి, మనోజ్, సతీష్, బొమ్మ రఘురాం నేత, రుద్ర యాదగిరి నేత, సహకార సంఘం అధ్యక్షుడు రాపోలు తిరుమలేష్, ఉపాధ్యక్షుడు వనం శ్రీరంగం, ప్రధాన కార్యదర్శి సూర్యకళతో పాటు శివకుమార్, ముత్యాలు, లింగస్వామి, రాంప్రసాద్, రమేష్, సత్తయ్య, బిక్షపతి, ప్రభాకర్, రెబ్బ సోమనారాయణ, జెల్ల వెంకటేశం, వట్నాల రమేష్, తిరుపతయ్య, పలువురు నాయకులు, సహకార సంఘం సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# కృష్ణ గౌడ్ ,సంధ్య ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా

**కృష్ణ గోపాల్ సేవ సమితి ఆధ్వర్యంలో చిన్నారులకు అల్పాహారం పంపిణీ**





**క్రైమ్ మిర్రర్,ఎల్బీనగర్,ఆగస్టు 7:** కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో నిజామాబాద్‌కు చెందిన శ్రీ కృష్ణ గౌడ్, శ్రీమతి సంధ్యా గౌడ్ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పేద పిల్లల పాఠశాలలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 300 మంది చిన్నారులకు రుచికరమైన అల్పాహారం పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు శ్రీ కృష్ణ గౌడ్, శ్రీమతి సంధ్యా గౌడ్ దంపతులకు హృదయపూర్వక వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి సేవా కార్యక్రమాలను అభినందించారు. అదే విధంగా, ఎఫ్ ఏ -1 పరీక్షలు ప్రారంభమైన సందర్భంగా కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు డా. కపిల్ కుమార్ అగర్వాల్ విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు తదితర స్టేషనరీ సామగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు డా. కపిల్ కుమార్ అగర్వాల్‌తో పాటు సమితి అధికారులు, సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# రైతులకు తోడుగా యుగతులసి ఫౌండేషన్

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :**మునుగోడు నియోజకవర్గ పరిధిలోని గంగోరిగూడెం గ్రామంలో వ్యవసాయం చేసుకుంటున్న స్థానిక రైతులకు యుగతులసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేసిన దేశీవాళీ ఎడ్లను (నందీశ్వరులను) తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) మాజీ పాలక మండలి సభ్యులు, యుగతులసి ఫౌండేషన్ చైర్మన్ కే. శివకుమార్ నేరుగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫౌండేషన్ చైర్మన్ కే. శివకుమార్ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో పత్తి సాగులో గుంటకలు తోలడం వంటి వ్యవసాయ పనులకు ఎంతో అనుకూలమైన దేశీవాళీ నందీశ్వరులను, ఎడ్లను అన్యాయంగా కసాయి శాలలకు/వధశాలలకు తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి గోవులను, నందీశ్వరులను కాపాడి, తిరిగి గ్రామీణ ప్రాంతాలలోని రైతులకు వ్యవసాయం కోసం అందించడమే లక్ష్యంగా యుగతులసి ఫౌండేషన్ నిరంతరం శ్రమిస్తోందని ఆయన తెలిపారు.గోవులు, నందీశ్వరులు వధశాలల్లో కాదు, గ్రామాల్లో రైతుల వ్యవసాయానికి తోడుగా నిలవాలని కే. శివకుమార్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యుగతులసి ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక రైతులు మరియు పెద్ద సంఖ్యలో గోభక్తులు పాల్గొని “జై గోమాత” అని నినదించారు.

# పేదల సొంతింటి కలకు ఉప్పల వెంకటేష్ చేయూత

**తాండ్రలో నాలుగు కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం సిమెంట్ పంపిణీ**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఉప్పల వెంకటేష్ చేయూత అందించారు. కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామంలో ఆర్థిక ఇబ్బందులతో ఇంటి నిర్మాణాలు మధ్యలోనే నిలిచిపోయిన నాలుగు కుటుంబాలకు శుక్రవారం ఇంటి నిర్మాణం పూర్తి చేసుకునేందుకు అవసరమైన సిమెంట్‌ను అందజేశారు. గ్రామానికి చెందిన ముద్రకొల్ల జంగయ్య, పెంటయ్య, బొల్లే పరిశరాములు, అల్లంపల్లి సంతోష్ కుటుంబాల ఇళ్ల నిర్మాణాలు సిమెంట్ కొరత కారణంగా అసంపూర్తిగా ఉన్న విషయాన్ని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఆయన స్పందించి నాలుగు కుటుంబాలకు సిమెంట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ వారి సొంతింటి కల నెరవేర్చేందుకు సహాయం అందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుశీల ఈశ్వరయ్య, మాజీ ఉపసర్పంచ్ మైబు యాదవ్, రామస్వామి, గోరటి కృష్ణయ్య, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.



# చింతలకుంట డివిజన్ ఆర్టీసీ కాలనీ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్,ఎల్బీనగర్, ఆగస్టు 7:** చింతలకుంట డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో గత తొమ్మిది నెలలుగా నిలిచిపోయిన రోడ్డు నిర్మాణ పనులను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. రోడ్డు నిర్మాణం నిలిచిపోవడంతో దాదాపు పది కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.గతంలో జంషీర్ నగర్ కాలనీ మెయిన్ రోడ్డు నుంచి మజీదు వరకు రోడ్డు నిర్మాణం పూర్తయినప్పటికీ, మజీదు నుంచి ఎఫ్‌సీఐ కాలనీ జీమాట్ మీదుగా పద్మావతి కాలనీ వరకు చేపట్టాల్సిన రోడ్డు పనులు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని స్థానికులు వివరించారు.దీంతో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సంబంధిత ప్రాంతాన్ని ప్రత్యక్షంగా సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులు, ఇంజినీర్ దామోదర్, విఘ్నేశ్వరి మరియు కాంట్రాక్టర్‌తో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చింతల రవికుమార్, ఉపాధ్యక్షుడు లగ్గొని శ్రీధర్ గౌడ్, ఆర్టీసీ కాలనీ అధ్యక్షుడు ముకుంద్ రాజు, దుసరి మధుగౌడ్, జయపాల్ రెడ్డి, అరుణ్ గౌడ్, సంతోష్‌తో పాటు కాలనీ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





# తల్లిపాల వారోత్సవాలు

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి సెక్టార్ పరిధిలో సెక్టార్ లెవెల్ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది కార్యక్రమాన్ని ఉద్దేశించి సూపర్వైజర్ జానకి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటివారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించుకుంటామని, పుట్టిన ప్రతిబిడ్డకు గంటలోపు తల్లిపాలు పట్టించాలని ఇలా పట్టించడం వలన బిడ్డ యొక్క వ్యాధి నిరోధక శక్తి పెరగడంతో పాటు బిడ్డకు మొదటి టీకా లాగా పని చేస్తుంది. బిడ్డ జీవిత కాలం ఆరోగ్యంగా ఉండడానికి తోడ్పడుతుంది మరియు ఆరు నెలలు వచ్చేవరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి తేనే నీళ్లు ఇవ్వకూడదు మరియు రెండు సంవత్సరాల వచ్చేవరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం సాగించాలి అని తెలియజేయడం జరిగింది సర్పంచ్ గారు నల్ల నీరజ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమని వివరించడం జరిగింది, అంగన్వాడీ సేవలు వినియోగించాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరజ సతీష్ రెడ్డి, సూపర్వైజర్ జానకి, రజిత లావణ్య, అంగన్వాడి టీచర్స్,ఆశాలు గర్భిణీ బాలింతలు,తల్లులు, గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# చింతకుంట వాడ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాలు-- ముగింపు కార్యక్రమము

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** ఐసిడిఎస్ ప్రాజెక్టు జగిత్యాల అర్బన్ టు సెక్టార్లో వార్డు కౌన్సిలర్ బదుగు పద్మ రాజేందర్ అధ్యక్షతన సిడిపిఓ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమము ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పాలిచ్చే తల్లులకు ఇంటి లోపల కుటుంబ సభ్యుల సహకారము చాలా ఉన్నతమైన కార్యక్రమమని మరియు పనిచేసే ప్రదేశాలలో కూడా తల్లిపాలు ఇవ్వడానికి సహకార అందించవలెనని మహిళలు తల్లిపాలు మరియు శిశు సంరక్షణలో కుటుంబ సహకారం చాలా అవసరమని చెప్పడము జరిగినది మరియు చేతులు కడుక్కోవడం గూర్చిగర్భిణీ స్త్రీలు తల్లిపాలు ఇస్తున్న తల్లులు చేతులు శుభ్రంగా కడుక్కోవడం వ్యక్తిగత పరిశుభ్రత ప్రాముఖ్యతపై బకెట్,మగ్గు,సబ్బు ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా చేసితల్లులకు అవగాహన కలిగించడం జరిగినది మరియు తల్లులకు తల్లిపాల యొక్క ప్రాముఖ్యత మరియు వాటిలో కలిగే లాభాల గురించి తల్లులకు అవగాహన కలిగించనైనది మరియు 15 రోజుల బలెంతకు ఇంటిని గృహ సందర్శన చేసి తల్లి పాల ప్రాముఖ్యత బిడ్డకు తీసుకొనవసిన జాగ్రత్తల గూర్చి 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వవలెను అని రోజు ఆహారంలో పప్పుదినుసులు, కూరగాయలు, పాలు గుడ్లు తీసుకొనవలెనని కుటుంబ సభ్యులకు అవగాహన కలిగించినదిఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బదుగు పద్మ రాజేందర్ సిడిపిఓ జయప్రద ఏ సిడిపిఓ రాజశ్రీ సూపర్వైజర్ మమత ఏ ఎన్ ఎం వజ్ర వార్డ్ ఆఫీసర్ సంతోష్ అంగన్వాడీ టీచర్ ఇంద్రజ ఆర్పివిమల ఆశా వనజ ఆయా రామగర్భవతులు బాలింతలు అమ్మమ్మలు నానమ్మలు తల్లులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయడము జరిగినది.



# ఆత్మకూరు(ఎం)లో ఘనంగా చేనేత దినోత్సవ వేడుకలు

పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు తౌర్ర విష్ణు ఆధ్వర్యంలో...

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు07/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని పద్మశాలి సంఘంలో పట్టణ అధ్యక్షులు తౌర్ర విష్ణు ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు నిర్వహించారు . ఈ సందర్భంగా తౌర్ర విష్ణు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్రాలపై జి ఎస్ టి ని పూర్తిగా రద్దు చేయాలని కోరారు . కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత భరోసా పెన్షన్లు , అంత్యోదయ కార్డులు , ఇందిరమ్మ ఇండ్లు , చేనేత కళాకారులకు కొత్త పెన్షన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు . ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు రచ్చ గోవర్ధన్ , ఎలగందుల శ్రీనివాస్ , ఎలగందుల మహేష్ , నోముల యాదగిరి , పద్మశాలి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు .



# వర్షాభావ పరిస్థితుల నుంచి విముక్తి కోసం జగిత్యాల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరుణ యాగం!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు తొలగిపోయి, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ జగిత్యాల న్యాయవాదుల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వరుణ యాగం నిర్వహించారు. జగిత్యాల సమీపంలోని ప్రసిద్ధ చిన్నగట్టు ఆంజనేయ స్వామి దేవాలయంలో ఈ యాగం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ జిల్లా జడ్జి రత్న పద్మావతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సకాలంలో వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండాలని, తెలంగాణ ప్రాంత ప్రజలు సస్యశ్యామలంగా వర్ధిల్లాలని దేవదేవుడిని ప్రార్థించారు. కార్యక్రమంలో పాల్గొన్న న్యాయమూర్తులు: మొదటి అదనపు జిల్లా జడ్జి సునీత రవీందర్ రెడ్డి, ప్రిన్సిపల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ లావణ్య, రెండవ అదనపు జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ నికిషా. బార్ అసోసియేషన్ సభ్యులు: అధ్యక్షుడు ఎర్ర నర్సయ్య-లక్ష్మి దంపతులు, ఉపాధ్యక్షులు మద్రిపల్లి సత్య ప్రకాష్. న్యాయవాదులు రాచకొండ శ్రీరాములు, ముదిగంటి జనార్దన్, శ్రీపాల్ రెడ్డి, సంత కిషన్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుదాం

**దోపిడి రైత సమాజం కోసం, కష్టజీవుల హక్కులకోసం పోరాడిన ప్రజానాయకుడు రాసాల వెంకటేశం**

**సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపు**



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగష్టు 07(క్రైమ్ మిర్రర్):** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. సమావేశంలో కొనసాగుతున్న దోపిడి పోవాలని ఎర్రజెండా రాజ్యం రావాలని, ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన అమరజీవి కామ్రేడ్ రాసాల వెంకటేష్ ఆశయ సాధనలో కామ్రేడ్స్ అందరూ కృషి చేయాలని కోరారు. గురువారం రాత్రి భువనగిరి మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో సీపీఎం సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కామ్రేడ్ రాసాల వెంకటేశం ప్రథమ వర్ధంతి సందర్భంగా గ్రామంలో నిర్మించిన స్మారక స్తూపాన్ని సీపీఎం కేంద్రకమిటీ సభ్యులు ఎస్. వీరయ్య, జిల్లా కార్యదర్శి యండి. జహంగీర్ , కుటుంబ సభ్యులకు కలిసి జాన్ వెస్లీ ఆవిష్కరించిన అనంతరం జరిగిన భారీ బహిరంగ సభలో పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నాయకత్వం వహించిన పరిపాలన కొనసాగిస్తున్న నరేంద్రమోడీ ఒక నియంతలాగా, నేనే రాజు నేనే మంత్రి అన్నట్టుగా ఉన్నారని విమర్శించారు. నీట్ పరీక్షలో జరిగిన తప్పులపైన చర్యలు తీసుకోవాలని పోరాటం చేస్తున్న విద్యార్థులు, యువకులపైన నిర్బంధం కొనసాగిస్తూ పైశాచిక ఆనందం పొందుతూ అనిచివేతకు గురి చేస్తూ విద్యార్థులను తీవ్రమైన ఇబ్బందుల గురి చేస్తున్నారని విమర్శించారు. బిజెపి అనుసరిస్తున్న కార్పొరేట్ శక్తుల అకూల విధానాలకు వ్యతిరేకం , లేబర్ కోడ్లను, వీబీజి గ్రామ్ జి చట్టాన్ని రద్దుచేయాలని, విద్యుత్ , విత్తన, జాతీయ ఆహార భద్రత చట్టాల సవరణలను విరమించుకోవాలని డిమాండ్ల సాధన కోసం ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చా. రాష్ట్రంలో ఆర్ గ్యారంటీల పేరుతో అధికారంలో వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం రోజురోజుకు విద్య, వైద్యం వ్యాపారంగా మారుస్తూ పేదలను విద్య , వైద్యానికి దూరం చేస్తున్నారు విమర్శించారు. ఎందుకు ఉచిత విద్య, వైద్యం ఇవ్వడం లేదో సమాధానం చెప్పాల్సిన డిమాండ్ చేశారు. ఇంకా పేదలు ఇండ్లు, ఇళ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారు ఇల్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని తెలిపారు. సీపీఎం కేంద్ర సభ్యులు ఎస్. వీరయ్య మాట్లాడుతూ ఇక్కడికి వచ్చినటువంటి అశేషమైన జనాన్ని చూస్తుంటే రాసాలం వెంకటేశం ప్రజల కోసం ఏ స్థాయిలో పనిచేసిన అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందనే అన్నారు. ప్రపంచంలో ఎర్రజెండా నాయకత్వంలో పరిపాలన కొనసాగిస్తున్న అనేక చిన్న దేశాలు, ప్రపంచంలో అతిపెద్ద దేశంలో కూడా ప్రజలకు అన్ని రకాలైన సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. ప్రధానంగా విద్య, వైద్యం, ఉపాధి, ఉండడానికి ఇల్లు, దున్నుకొని జీవించడానికి భూమి, కనీస సౌకర్యాలు కూడా పెద్ద ఎత్తున ఆ దేశంలో ప్రభుత్వ రంగంలో అందిస్తున్నారని తెలిపారు. కానీ ప్రపంచంలో రెండో దేశం ఉన్న మనదేశంలో దోపిడి తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని కార్పొరేట్ శక్తులకు అనుకూలం తప్ప పేదల సంక్షేమం మాత్రం ఈ ప్రభుత్వాలకు పాలకులకు పట్టడం లేదని విమర్శించారు. ఈ సమాజంలో కొనసాగుతున్న దోపిడి పోవాలన్న, హక్కులు పరిష్కారం కావాలన్నా ఎర్రజెండాతోనే సాధ్యమవుతుందని ప్రజలందరూ కూడా రానున్న కాలంలో ఎర్రజెండాను ఆదరించాలని పిలుపునిచ్చారు. సీపీఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్ మాట్లాడుతూ కామ్రేడ్ వెంకటేశం బస్వాపురం ప్రాజెక్టు లో భూములు కోల్పోయిన రైతుల పక్షాన, ముంపుకు గురైన వివిధ గ్రామాల ప్రజల పక్షాన పెద్ద ఎత్తున పోరాడాడని తెలిపారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం, గిట్టుబాటు ధర కోసం, మార్కెట్ సౌకర్యం కోసం అనేక ఉద్యమాలు చేపట్టారని అన్నారు. గ్రామ సర్పంచిగా రామా అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని తెలియజేశారు. వారి స్ఫూర్తితో రానున్న కాలంలో ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఇంకా రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, వెంకటేష్ కుమారుడు శ్రీకాంత్ పాల్గొని మాట్లాడగా ఈ కార్యక్రమానికి గ్రామ శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్ అధ్యక్షత వహించగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, బూరుగు కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, కుటుంబ సభ్యులు గ్రామ మాజీ సర్పంచ్ రాసాల నిర్మల, శ్రీశైలం, గ్రామ సర్పంచ్ బిక్షపతి, గడ్డం వెంకటేష్ , మాయ కృష్ణ , అన్నంపట్ల కృష్ణ, మధ్యపురం బాల్ నరసింహ, బాబు, చంద్రయ్య, విష్ణు, దేవేందర్, కృష్ణ, రహిమాన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నాట్యమండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాటి " వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట " చరిత్రను పల్లె సుద్దులను, కళారూపాలను ప్రదర్శించినారు.

## మొగ్గాలవర్క్ షేడ్ కి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి వినతిపత్రం అందచేసిన పల్లెర్ల చేనేత సహకార సంఘం పాలక వర్గం



**ఆత్మకూరు(ఎం),ఆగస్టు07/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామం చేనేత సహకార సంఘం పాలక వర్గ సభ్యులు , చేనేత కళాకారులు యాదగిరిగుట్టలోని బీర్ల నిలయంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు . అనంతరం పల్లెర్ల చేనేత సహకార సంఘ భవనంలో మొగ్గాల వర్క్ షేడ్ నిర్మాణానికి వర్క్ షేడ్ మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ చేనేత సహకార సంఘం పాలక వర్గ సభ్యులకు,చేనేత కళాకారులకు జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు . మొగ్గాల వర్క్ షేడ్ కి నిధులు మంజూరు చేస్తానని పల్లెర్ల చేనేత సహకార సంఘ సభ్యులకు హామీ ఇచ్చారు . చేనేత సంక్షేమం కోసం ప్రజా పాలన ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు . ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం , ఉపాధ్యక్షులు కందగట్ల వెంకటేశం , కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ , కోశాధికారి సాయిని పురుషోత్తం , డైరెక్టర్లు గుర్రం మల్లేష్ , వట్నాల వెంకటేష్ , జంజీరాల సోమయ్య , ఏలూరి ధనలక్ష్మి వెంకటేశ్వర్లు , రాపోలు శ్వేత వెంకటేష్ , మాజీ డైరెక్టర్ గుర్రం వాసుదేవ్ , సాయిని వెంకటేష్ , గుర్రం నారాయణ , ఏలూరి సిద్దిరాములు , ఏలూరి లక్ష్మయ్య , పొడుగు సత్యనారాయణ , గుర్రం భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు .



## గాయత్రి స్కూల్లో ఘనంగా బోనాల సంబరాలు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగష్టు 07(క్రైమ్ మిర్రర్):** వలిగొండ పట్టణంలోని గాయత్రి హైస్కూల్ లో బోనాలు విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీమతి అనురాధ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరుపుకునే చారిత్రక, సాంస్కృతిక జానపద పండుగ. ఇది ప్రధానంగా ఆషాఢ మాసంలో మహాకాళి (పోచమ్మ, ఎల్లమ్మ, మైసమ్మ మొదలైన గ్రామదేవతలు) అమ్మవార్లకు నిర్వహించే కృతజ్ఞతా పూజ. బోనం అంటే భోజనం అనే సంస్కృత వికృతి రూపమే బోనం. ఇది అమ్మవారికి సమర్పించే నైవేద్యం. కొత్త మట్టి లేదా రాగి కుండలో అన్నం, పాలు, బెల్లం వండుతారు. ఆ కుండను వేప ఆకులు, పసుపు, కుంకుమతో అలంకరిస్తారు అని అన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆత్మకమిటీ చైర్మన్ అణగండ్ల సుధాకర్ కి సన్మానం

**సన్మానించిన పల్లెపహాడు గ్రామ నాయకులు**




**ఆత్మకూరు(ఎం),ఆగస్టు 07/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపాడు గ్రామం శుక్రవారం రోజు పల్లెపహాడు రైతు వేదికలో జరిగినటువంటి రైతు శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఆలేరు నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ అణగండ్ల సుధాకర్ ని సన్మానించడం జరిగింది. ఉపసర్పంచ్ బత్తి నరేష్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ సూగూరి హరిబాబు, వార్డు మెంబర్ మిరియాల వెంకటేష్, ఏఈఓ వేణు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు దాసరి ఎలేందర్, మండల సెక్రెటరీ ఆలంశెట్టి వెంకటేష్, టీజేఎస్ అధ్యక్షులు గంగసాని శ్రీనివాస్ రెడ్డి, ఇందూరి ఉమేష్, కుసుమణి సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపెల్లి మండలం ఇబ్రహీం నగర్ సెక్టార్ లోతల్లిపాల వారోత్సవాలు...!



**జగిత్యాల జిల్లా బ్యూరో క్రైమ్ మిర్రర్):** ఆగస్టు 1-7 వరకు జరిగిన ఈ తల్లిపాల వారోత్సవాలలో ముగింపు కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ మల్యాల సిడిపివో వీరలక్ష్మి పాల్గొనడం జరిగింది బిడ్డ పుట్టిన గంటలోపు వీలైనంత తొందరగా తల్లిపాలు పట్టించాలని మొదటి మూడు రోజులు వచ్చే ముర్రుపాలు కచ్చితంగా బిడ్డలకు పట్టించాలని ఆరు నెలల వయసు నిండి వరకు పిల్లలకు కేవలం తల్లి పాలు మాత్రమే అందివ్వాలని మరి ఇతర ఏ ద్రవపదార్థాలు ఇవ్వకూడదు అని తల్లులకు తెలియజేయడం జరిగింది తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉంటుంది బిడ్డకు తల్లిపాలు ఆరోగ్యకరం అని వివరించి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమానికి సిడిపిఓ వీరలక్ష్మి సూపర్వైజర్ జ్యోతి సర్పంచ్ శోభన్ ఉప సర్పంచ్ కవిత రాజేందర్ రెడ్డి వార్డు సభ్యులు గర్భవతులు బాలింతలు తల్లులు పిల్లలు పాల్గొనడం జరిగింది




## 12వ జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా

**విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనం పోటీలు**

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 07(క్రైమ్ మిర్రర్):** 12వ జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా సంస్థాన్ నారాయణపురం మండల పుట్టపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనం పోటీలను జాతీయ రాష్ట్రపతి అవార్డు గ్రహీత లు శ్రీ ఆనందం నాగరాజు గజం భద్రయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హనుమంతు ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు చేనేత గురించి,తేలియా రుమాల్ విధానం గురించి అడిగి విద్యార్థులకు వివరించడం జరిగింది ప్లాస్టిక్ కవర్లను నివారించి చేనేత సంచులను వాడి పర్యావరణ పరిరక్షణ కాపాడాలని తెలియజేశారు పుట్టపాక లో తయారైన వస్త్రాలకు దేశ విదేశీ ఖండాంతరాలు దాటి పుట్టపాక ఖ్యాతిని తెచ్చిపెట్టినాయి నేటి విద్యార్థులు విద్యార్థులే రేపటి కాబోయే కొత్త డిజైనర్లుగా సృష్టించడం కొరకే ఈరోజు పోటీలు నిర్వహించడం జరిగింది ఈ పోటీల్లో విజయతలకి నిలిచిన విద్యార్థి విద్యార్థులకు పంద్రాగస్టు రోజు బహుమతి ప్రధానం జరుగుతుంది ఇప్పటికి పుట్టపాక గ్రామంలో ఇద్దరికి పద్మశ్రీలు శిల్ప గురు సంతక బీరు, జాతీయ అవార్డులు మెరిట్ సర్టిఫికెట్లు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డులు రావడం జరిగింది.

## టిప్పర్ ఢీకొని యువకుడి మృతి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** టిప్పర్ ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ తెలిపిన విరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ కడప జిల్లాకు చెందిన యేద్దుల ఇంద్రారెడ్డి వయస్సు 23, టీకేఆర్ కమాన్ ప్రాంతంలో నివసిస్తూ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లో టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్న ఇతను శుక్రవారం తెల్లవారుజామున ఎల్బీనగర్ నుండి ఎయిర్పోర్ట్ వైపు వెళ్తున్న క్రమంలో వెనుక నుండి టిప్పర్ ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనదారుడి తలకు తీవ్రంగా గాయాలు కావడంతో అక్కడికక్కడే మరణించడం జరిగిందని, బాలాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని ఉస్మానియా హాస్పిటల్ తరలించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.



# సమీకృత వ్యవసాయంతో రైతులకు అదనపు ఆదాయం

**పంటలతో పాటు పశుపోషణ, కోళ్ల పెంపకం, ఉద్యాన పంటలతో ఆదాయ వనరుల వైవిధ్యీకరణపై రైతులకు అవగాహన**



**ఆత్మకూరు(ఎం,ఆగస్టు07/క్రైమ్ మిర్రర్:** వర్షాధార ప్రాంతాల్లో వాతావరణ మార్పులు, అనిశ్చిత వర్షపాతం, సాగునీటి కొరత వంటి సమస్యలను అధిగమించి రైతులు స్థిరమైన ఆదాయం పొందేందుకు సమీకృత వ్యవసాయ విధానం ఎంతో ఉపయోగకరమని వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు సూచించారు. వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) సౌజన్యంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడు గ్రామంలో శుక్రవారం రోజు పల్లెపహడ్ రైతు వేదికలో రైతు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాధార ప్రాంతాల్లో సమీకృత వ్యవసాయ విధానాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆత్మ డిపిడి బి.దేవ్ సింగ్ మాట్లాడుతూ వ్యవసాయ క్షేత్రంలో కేవలం ఒక పంటపై ఆధారపడకుండా, రైతు భూమి, నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులు, మార్కెట్ అవకాశాలకు అనుగుణంగా పంటల సాగుతో పాటు పశుపోషణ,గొర్రెలు -- మేకల పెంపకం, కోళ్ల పెంపకం, ఉద్యాన పంటలు, కూరగాయలు, పశుగ్రాస పంటలు, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలను సమన్వయం చేసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఏరువాక కేంద్ర శాస్త్రవేత్త శ్రీలత మాట్లాడుతూ వర్షాధార ప్రాంతాల్లో ఒకే పంటపై ఆధారపడితే వర్షాభావం లేదా పంట నష్టం సంభవించినప్పుడు రైతు ఆదాయంపై తీవ్ర ప్రభావం పడుతుందని, సమీకృత వ్యవసాయ విధానంలో ఒక విభాగంలో నష్టం వచ్చినా ఇతర విభాగాల ద్వారా ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. పంటలు--పశుపోషణ పరస్పర అనుసంధానం సమీకృత వ్యవసాయంలో పంటల అవశేషాలను పశువులకు పశుగ్రాసంగా వినియోగించుకోవచ్చని, పశువుల నుంచి లభించే పేడ, మూత్రాన్ని కంపోస్టు, జీవ ఎరువుల తయారీలో ఉపయోగించి తిరిగి పొలాల్లో వినియోగించడం ద్వారా బయటి నుంచి కొనుగోలు చేసే ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించవచ్చని సూచించారు. ఈ సందర్భంగా ఆలేరు ఎడిఎ నిర్మలా మాట్లాడుతూ పొలాల గట్లపై పండ్ల మొక్కలు, కూరగాయలు, పశుగ్రాస పంటలు, అనువైన చెట్లను పెంచుకోవడం ద్వారా అదనపు ఆదాయం పొందడంతో పాటు భూమి సంరక్షణ, జీవ వైవిధ్యం పెంపొందించుకోవచ్చని వివరించారు. అదే విదంగా ఆత్మ ఛైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ వర్షాధార భూముల్లో పంటల వైవిధ్యీకరణ వర్షపాతం తక్కువగా ఉండే ప్రాంతాల్లో రైతులు తమ భూమి స్వభావం, నీటి లభ్యతను బట్టి కంది, పెసర, మినుము, జొన్న, మొక్కజొన్న, నువ్వులు, వేరుశనగ వంటి ఆరుతడి పంటలను ప్రోత్సహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆత్మ డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. దేవ్ సింగ్, ఆలేరు సహాయ వ్యవసాయ సంచాలకురాలు కె. నిర్మలా, ఆత్మ చైర్మన్ సుధాకర్, డాట్ సెంటర్ శాస్త్రవేత్త శ్రీలత, మండల వ్యవసాయ అధికారి ఎస్. శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ సుంకరి మంజుల, పీఏసీఎస్ డైరెక్టర్ ఎస్. హరిబాబు, ఉపసర్పంచ్ బత్తిని నరేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు ఏ. వేణు, ఎం. అశోక్ కుమార్, బి. రాజశేఖర్, కె. క్రాంతి కుమార్, సౌమ్య, తదితరులు పాల్గొన్నారు. రైతులు సుంకరి పరుషరాములు, గోపిరెడ్డి, నాగరాజు, మధు, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో హామీ... జూనియర్ కళాశాలల్లో అమలు ఎక్కడ



- **ఆకలితో చదువు కాదు... జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం వెంటనే అమలు చేయాలి**
- **స్కాలర్షిప్‌లలో నిర్లక్ష్యం... మధ్యాహ్న భోజనంలోనూ నిర్లక్ష్యమేనా**
- **ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే అమలు చేయాలి**
- **ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగష్టు 07(క్రైమ్ మిర్రర్):** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించినప్పటికీ, నేటి వరకు ఆ హామీని అమలు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని నిర్ణయం ప్రకటించినా, ఇప్పటివరకు అది కార్యరూపం దాల్చకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.రాష్ట్రవ్యాప్తంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉదయం నుంచే కళాశాలలకు వచ్చి మధ్యాహ్నం వరకు ఆకలితోనే చదువులు కొనసాగించాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. ఆకలితో చదువుకోవడం వల్ల విద్యార్థుల ఆరోగ్యం, చదువుపై తీవ్ర ప్రభావం పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఒకవైపు విద్యార్థులకు అందాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండగా, మరోవైపు మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా అమలు చేయకపోవడం ప్రభుత్వ విద్యా విధాన వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.”ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎమ్మెల్యేల పిల్లలు చదువుతున్నట్లయితే కూడా ఇలాంటి నిర్లక్ష్యమే చూపించేవారా?” అని ప్రశ్నించారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలంటే ముందుగా విద్యార్థుల కనీస అవసరాలను తీర్చాలని, వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసి విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ డిమాండ్ చేసింది. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు మండల సుర్వి అరవింద్ పోలేపల్లి మల్లేష్ జూనియర్ కళాశాల అధ్యక్షులు సిద్దు జూనియర్ కళాశాల కార్యదర్శి బడే లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు

# చైతన్యపురిలో 'సహచరి' అవగాహన కార్యక్రమం




**క్రైమ్ మిర్రర్,ఎల్బీనగర్, ఆగస్టు 7:** మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, మహిళలు--బాలికలకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో చైతన్యపురి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం 'సహచరి' కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో, సీపీ సుమతి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది సహచరి సభ్యులు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ పనితీరు, మహిళలు మరియు బాలికలకు సంబంధించిన చట్టాలు, మానవ అక్రమ రవాణా నిరోధం, సైబర్ మోసాల నివారణ, 'నేను సైతం 2.0' కార్యక్రమం తదితర అంశాలపై అధికారులు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల నుంచి రక్షణ పొందే మార్గాలు, అత్యవసర సమయంలో 1930 హెల్ప్‌లైన్ వినియోగం, మహిళా భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే 'నేను సైతం 2.0' కార్యక్రమం ద్వారా సమాజంలో మహిళల భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు. కార్యక్రమంలో డీసీపీ (ఎస్‌వోటీ) కె. మనోహర్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఏహెచ్‌టీయూ ఇన్‌స్పెక్టర్ జి. రజిత రెడ్డి, చైతన్యపురి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సైదులు తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే సీడీఈడబ్ల్యూతో పాటు భరోసా ప్రతినిధులు, లయన్స్ క్లబ్ సైబర్ అవగాహన ఇన్‌చార్జ్ విజయ రాఘవ, జీహెచ్‌ఎంసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు.

# నాగర్‌గూడ శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాల వేడుకలు

**క్రైమ్ మిర్రర్ షాబాద్:** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని నాగర్‌గూడ గ్రామంలో ఉన్న శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో ఎల్లమ్మ తల్లి బోనాల పండుగను అత్యంత వైభవంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థినులు సాంప్రదాయ దుస్తుల్లో అందంగా అలంకరించుకుని బోనాలు ఎత్తుకొని ఊరేగింపులో పాల్గొన్నారు. విద్యార్థులు పోతురాజుల వేషధారణలో ఉత్సాహభరితమైన విన్యాసాలు ప్రదర్శించగా, శివశత్తుల నృత్యాలు, డప్పుల మోతల మధ్య పాఠశాల నుంచి ఎల్లమ్మ తల్లి ఆలయం వరకు భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సిద్దాపురం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలిపారు. చైర్మన్ శిరీష విద్యార్థులు క్రమశిక్షణతో పాల్గొని కార్యక్రమాన్ని



విజయవంతం చేశారని అనందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని బోనాల వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించేలా కళకళలాడింది. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిద్దాపురం ప్రసాద్ కుమార్, స్కూల్ చైర్మన్ సిద్దాపురం శిరీష, ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, ఉపాధ్యాయులు సఫియా బేగం, ప్రవీణ్ కుమార్, శిల్ప, అనురాధ, రాజేందర్, అజయ్, సరోజ్ కుమార్, అపర్ణ, సునీత, శ్రీలత, మహేశ్వరి, కీర్తన దివ్య, రజిత, ఆరతి, అతిశ, నందిని, నాగరాజు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లిపాలతోనే శిశువులకు సంపూర్ణ ఆరోగ్యం

## సర్పంచ్ కారంటోతు రాము నాయక్



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు07(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన్ నారాయణపురం మండలం పరిధిలోని కడపగండి తండా అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ కరంటోతు రాము నాయక్ హాజరై ప్రారంభించారు. నవజాత శిశువులకు పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని ఆయన తెలిపారు. తొలి ఆరు నెలలు శిశువులకు తల్లిపాలే ఉత్తమ ఆహారమని పేర్కొన్నారు. గ్రామ సచివాలయ కార్యదర్శి పర్వీన్ మాట్లాడుతూ, తల్లిపాలు శిశువులకు అమృతంతో సమానమని వివరించారు. అంగన్‌వాడీ టీచర్ మంచాల శేషమ్మ తల్లులకు తల్లిపాల ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా కె. నాజీ,అలాగే కరంబోతు గణేష్, కరంబోతు అజు నాయక్, కరంటోతు గోపాల్ తదితరులు పాల్గొన్నారు. తల్లులు శిశువుల ఆరోగ్య పరిరక్షణలో తల్లిపాల ప్రాధాన్యాన్ని గుర్తించి పాటించాలని కార్యక్రమంలో పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే చొరవతో తీరిన నీటి సమస్య

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జిహెచ్‌ఎంసి పరిధిలోని 60వ డివిజన్ మీర్పేట్ కమలానగర్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గత కొన్ని రోజులుగా నెలకొన్న నీటి సమస్యను పాఠశాల ఉపాధ్యాయులు మరియు స్థానిక నాయకులు మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు, మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రా రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ?సమస్య తీవ్రతను గుర్తించిన ఎమ్మెల్యే తక్షణమే స్పందించి, పాఠశాలలో వెంటనే బోర్ వేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అధికారులు బోర్ వేయించడంతో పాఠశాలలో నీటి సమస్య తీరడంతో పాఠశాల ఉపాధ్యాయులు, స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.





# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**క్రైమ్ మిర్రర్ కొందుర్గు :-** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఉత్తరాసి పల్లి గ్రామంలో అంగనివాడి టీచర్ల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమంఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుంచి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించడం ద్వారా తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. శిశువు పుట్టిన వెంటనే వచ్చే మురుపాలు తొలి టీకా వంటివని, అవి శిశువులో రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయని తెలియజేశారు. బిడ్డ జననం తర్వాత మొదటి గంటలోనే తల్లిపాలను ప్రారంభించాలని, తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారమని, వాటివల్ల విరేచనాలు, నిమోనియా వంటి ఇన్ఫెక్షన్ల ప్రమాదం తగ్గడంతో పాటు మెదడు ఎదుగుదల, శారీరక, మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. గర్భిణులు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే బాలామృతం, గుడ్లు, పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. వీటి ద్వారా తల్లి, గర్భంలోని శిశువుకు అవసరమైన పోషకాలు అందుతాయని తెలిపారు. కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గీత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి గ్రామ కార్యదర్శి మమత అంగన్వాడి టీచర్స్ శారద, వినోద అనురాధ పార్వతమ్మ భారతి గ్రామంలోని తల్లులు పాల్గొన్నారు.

# అధిష్టానాన్ని కలిసి ధన్యవాదాలు తెలిపిన భువనగిరి ఎంపీ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మీడియా అండ్ పబ్లిసిటీ డిపార్ట్మెంట్ చైర్మేన్ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు07/క్రైమ్ మిర్రర్:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) మీడియా అండ్ పబ్లిసిటీ డిపార్ట్మెంట్ చైర్మన్‌గా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. తనను నియమించినందుకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ , కేసీ వేణుగోపాల్ , ప్రియాంక గాంధీ , పవన్ ఖేరా , తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు మీనాక్షి నటరాజన్ లకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. పార్టీ నాపై ఉంచిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, ప్రజా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

